# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

శుక్రవారం
02.01.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



మానసాని కృష్ణా రెడ్డి

వాస్తవం డిజిటల్ మీడియా ప్రధాన సంపాదకులు

చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్



చదవండి..చదివించండి

నిఖార్సయిన పత్రిక

9618616110

8074124190


# నీళ్లు..నిజాలు

## అధికార,విపక్షాల నడుమ ముదురుతున్న లొల్లి

## ఏపీ నీటి చౌర్యంలో తప్పుమీదంటే మీదనే విమర్శలు



- కేసీఆర్ నోరు తెరిస్తే అన్ని అబద్ధాలే
- కేసీఆర్ హయాంలోనే తీరని అన్యాయం
- సీఎం రేవంత్ రెడ్డి

7



- అబద్ధాలకి బ్రాండ్ అంబాసిడరే అనుముల రేవంత్
- కేసీఆర్‌పై గోబెల్స్ ప్రచారం
- మాజీ మంత్రి హరీష్ రావు

సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు. బీఆర్ఎస్ నేతలది సంకుచిత స్వభావమని విమర్శించారు.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు రేవంత్‌రెడ్డి తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని పారించారని విమర్శలు చేశారు. అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ అనుముల రేవంత్‌రెడ్డినేనని ఎద్దేవా చేశారు. నటనకు ఇచ్చినట్లు అబద్దాలకు కూడా ఆస్కార్ గనుక ఇస్తే అంతర్జాతీయంగా అందరూ ముక్తకంఠంతో రేవంత్‌రెడ్డినే ఎంపిక చేస్తారన్నారు.

## త్వరలో 265 ఏఈఈ పోస్టుల భర్తీ

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి 1 :** రోడ్లు, భవనాల శాఖలో ఖాళీగా ఉన్న 265 ఏఈఈ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. ఇప్పటికే శాఖలో వివిధ హోదాల్లో పనిచేసే ఇంజినీర్లకు ప్రమోషన్లు కల్పించనున్నట్టు తెలిపారు. గురువారం హైదరాబాద్ ఎర్రమంజిల్‌లోని ఆర్అండ్‌బీ శాఖ ప్రధాన కార్యాలయంలో ఆ శాఖ ఉద్యోగులు రూపొందించిన 2026 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉండే ఏఈలకు ల్యాప్‌టాప్‌లు అందజేస్తామని, ఉద్యోగుల కోరిక మేరకు ఈ ఏడాది అన్ని హంగులతో కూడిన ఆడిటోరియం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.11,399 కోట్ల ప్రతిపాదిత హ్యామ్ ప్రాజక్టును ఓ కొలిక్కి తెచ్చేందుకు కృషి చేస్తున్నామని, దీనిపై త్వరలో సీఎంను కలిసి చర్చించనున్నట్టు తెలిపారు. ట్రిపుల్ ఆర్‌కు అనుసంధానంగా గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేస్తామని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ కాలేజీలు సహా టిమ్స్, నిమ్స్, ఉస్మానియా దవాఖానలు, హైకోర్టు, జిల్లా కోర్టులు, కలెక్టరేట్లలో నిర్మాణ పనులతోపాటు రూ.60 వేల కోట్ల విలువైన రోడ్లు నిర్మిస్తామని వివరించారు. ఇందులో డబుల్ లేన్, ఫోర్ లేన్, 6 లేన్ రోడ్లు ఉన్నాయని పేర్కొన్నారు.

## బతకలేని బతుకులు

### నంద్యాల జిల్లాలో దారుణం

### ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి తండ్రి ఆత్మహత్య



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాలలో దారుణం చోటు చేసుకుంది. ముగ్గురు పిల్లలను పోషించలేక ఓ భవన కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఉయ్యాలవాడ మండలం తుడుములదిన్నె గ్రామంలో సురేంద్ర (35) అనే భవన కార్మికుడు భార్య మహేశ్వరి ( 32) అనారోగ్యంతో గతేడాది ఆగస్టు 16న ఆత్మహత్య చేసుకుంది. వీరికి కావ్యశ్రీ(7), ధ్యానేశ్వరి(4), సూర్య గగన్ (2) , ముగ్గురు పిల్లలున్నారు. వీరికి పాలలో విషమిచ్చి తాను తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## న్యూఇయర్ వేళ విషాదం.. జర్మనీలో తెలంగాణ విద్యార్థి మృతి



కొత్త ఏడాది రోజున జర్మనీలో ఓ తెలుగు విద్యార్థి ప్రాణాలు కోల్పోయాడు. విద్యార్థి తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్‌కు చెందిన తోకల హృతిక్ రెడ్డిగా గుర్తించారు. అతను ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు తెలిసింది. హృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం సంభవించడంతో.. ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అ క్కడ చికిత్స పొందుతూ విద్యార్థి మృతి చెందాడు. హృతిక్ రెడ్డి మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగి పోయారు.

## మాజీ ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ సతీష్



వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండలం మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్ కుమార్ నల్గొండ పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. ఆయనవెంట బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కందుకూరి ప్రవీణ్, ఫత్తేపురం త్రిశూల్, కొమ్మినేని జయచందర్, అనగందుల మల్లేష్, బుషిపాక ఉదయ్, రాములు తదితరులు గాదరి కిషోర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## చాక్ పీస్‌పై హ్యాపీ న్యూ ఇయర్

### సూక్ష్మ కళతో ఆకట్టుకున్న చిత్రకళ ఉపాధ్యాయుడు



వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని గిరిజన బాలుర కళాశాలలో చిత్రకళ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆడెపు రజనీ కాంత్ తన వినూత్నమైన సూక్ష్మ కళతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. చాక్ పీస్‌పై కేవలం 6 మిల్లీమీటర్ల ఎత్తు, 4 మిల్లీమీటర్ల వెడల్పు ఉన్న స్థలం లో "హ్యాపీ న్యూ ఇయర్" అనే ఆంగ్ల అక్షరాలను అత్యంత నైపుణ్యంతో చెక్కి చూపించారు. గుండు పిన్ను సహాయంతో సుమారు 30 నిమిషాల పాటు శ్రమించి ఈ సూక్ష్మ కళాఖండాన్ని రూపొందించారు. తన కళ ద్వారా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తె లియజేయాలనే ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేశానని రజనీకాంత్ తెలిపారు. ఆయన రూపొందించిన ఈ సూక్ష్మ కళాకృతి చూసిన స్థానికులు, కళాభిమానులు అభి నందనలు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జి.యం



వాస్తవం : రామగిరి

గురువారం నూతన సంవత్సరం సందర్భంగా జి.యం కార్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు కేక్ ను కట్ చేసి జి.యం కార్యాలయ అధికారులకు,ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అన్నారు. కార్యక్రమంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం ప్రతినిధి బి.టి.మురళి కృష్ణ,ఏరియా ఇంజనీర్లు సుధాక ర్ రెడ్డి,యాదయ్య, ఎస్టేటు జి.యం యం.రామ్మోహ న్, విభాగాధిపతులు రాజా రెడ్డి,బి.వి.సత్య నారాయణ ,రాజేంద్ర కుమార్,శంకర్, సుదర్శనం, సురేఖ,రాజేశ్వరి,శ్యామల,అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ రోడ్డు భద్రతా మాసోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. గురువారం నుండి ఈ నెల31 వరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన భద్రతా నియమాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ....విద్యార్థుల నుంచి వాహనదారుల వరకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కార్ల వాహనదారులు సీటు బెల్ట్ ధరించాలని పిలుపు ఇచ్చారు. ఓవర్ లోడుతో వాహనాలు వెళ్లకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను వాహనాల్లో తరలించవద్దని సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై అందరికి అవగాహన కల్పించేందుకు విద్యార్థులకు వ్యాస, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహనదారులతో ర్యాలీలు తీయించాలని ఆదేశించారు. రోడ్డు పై వెళ్లే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్లపై బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, వాటి నివారణకు ఆర్ అండ్ బి శాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం తాగి డ్రైవింగ్ చేయవద్దని స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద సైన్ బోర్డ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, ఎంవిఐ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్ర ప్రకాశ్,ఏఎంవిఐలు రజనీదేవి,పృథ్వీరాజ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
### శ్రీ భీమేశ్వర ఆలయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పూజలు



వాస్తవం: వేములవాడ

వేములవాడలో భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. శ్రీ భీమేశ్వర ఆలయంలో స్వామి వారిని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే దర్శించుకునేందుకు గురువారం రాగా, ఆలయ అర్చకులు స్వస్తితో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, ఆర్‌డిఓ రాధా బాయిలకు అర్చకులు స్వామి వారి ప్రసాదం అందజేసి ఆశీర్వచనం అందజేశారు. ఏర్పాట్ల పరిశీలన సమ్మక్క సారలమ్మ జాతర, మహా శివరాత్రి నేపథ్యంలో ఆలయంలో తాగు నీటి సరఫరా, ప్రసాదం కౌంటర్ వద్ద ఏర్పాట్లు, పార్కింగ్ ఏరియా, టాయిలెట్లు, షవర్ స్నానాల ఏర్పాట్లను, కోడె మొక్కుల టికెట్ కౌంటర్, వీఐపీ, వీవీఐపీ, ప్రత్యేక దర్శనం క్యూలైన్లు, నీటి సరఫరాకు ఏర్పాట్లను కాలినడకన తిరుగుతూ జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే పరిశీలించారు. శ్రీ బద్ది పోచమ్మ ఆలయం వద్ద నూతన భవనం స్లాబ్ పనులు పూర్తి చేసి, ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. శ్రీ భీమేశ్వర, శ్రీ బద్ది పోచమ్మ ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్ బి ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, డీఈ రఘునందన్, తహసీల్దార్ విజయ ప్రకాశ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌ని సన్మానించిన ఆదివాసి టాప్ టెన్ టీం



వాస్తవం : భద్రాద్రి కొత్తగూడెం

భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పూనెం కృష? ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేయడం మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. గౌరవ శ్రీ పూనెం కృష? సర్పంచ్ తో టాప్ టెన్ నాయకుడు బాడిస వెంకటేష్ మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ భూభాగంలో ఉన్న చట్టాల అమలుకు ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు, భాషలు పరిరక్షణ కల్పించాలని,భద్రాచలం రామాలయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఆదివాసిలకు కల్పించి ఉపాధి కల్పించాలని,రామాలయం ఆధ్వర్యంలో ఆదివాసులకు కాటేజీలు కట్టడానికి స్థలం కేటాయించాలని,రామాలయం కాంప్లెక్స్ షాపులలో ఆదివాసీలకు కేటాయించాలని కోరడం జరిగింది. పై సమస్యలపై సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నూప అనిల్ , పూసం శ్రీను ,బాడిస వెంకటేశ్వర్లు ,కంగాల కోటేశ్వరావు ,తుర్రం అర్జున్ , తుర్రం అశోక్, వెంకట పురుషోత్తం ,ఊకె లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజు వెల్ఫేర్ సొసైటీకి సౌండ్ బాక్స్ అందజేత



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణ ముదిరాజు వెల్ఫేర్ సొసైటీ అసోసియేషన్ కు గురువారం ప్రముఖ న్యాయవాది, ముదిరాజు వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రేగుల రాజకుమార్ తన తండ్రి రేగుల పోశయ్య జ్ఞాపకార్థం సౌండ్ బాక్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముదిరాజు వెల్ఫేర్ సోసైటి మాజీ అధ్యక్షులు పిల్లి రాజు మాట్లాడుతూ....పోచయ్య స్మారకార్థం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ... సంఘం అభివృద్ధికి ఆనాడు 1984లో ప్రారంభమైన ముదిరాజు వెల్ఫేర్ అసోసియేషన్ అంచలు అంచగా అభివృద్ధి చెందింది ఎనలేని కృషి చేసినటువంటి కీర్తిశేషులు రేగుల పోచయ్య ఆత్మ శాంతి చేకూరాలని వారిపైన ఒక పాట కూడా పాడడం జరిగిందని, ఈయన స్ఫూర్తి తీసుకొని వివిధ సంఘాలు ఇదే బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు వెల్ఫేర్ సోసైటి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గొట్టం అంజయ్య, మామిండ్ల దేవయ్య, కనకయ్య, రేగుల రమేష్ బాబు, గొట్టం శంకర్, బొడిగ భూమయ్య, పిల్లి పర్శయ్య, ఏదుల అశోక్, మామిండ్ల అంజయ్య, గొట్టం దేవయ్య, రెడ్డవేని మోహన్, జంగపల్లి రమేష్, తునికి చంద్రయ్య,గొట్టం శ్రీనివాస్, గొట్టం శివ కుమార్, ఏదుల ఎల్లయ్య, రేగుల లక్ష్మీ నారాయణ, దయ్యాల అంజయ్య, మామిండ్ల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సాయి మందిరంలో ప్రత్యేక పూజలు



వాస్తవం : కోదాడ

కోదాడ మండలం నల్లబండగూడెం గ్రామం సాయి మందిరంలో గురువారం సర్పంచులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణం మధ్య ఘనంగా సాగింది. ఈ కార్యక్రమానికి ముందు సాయి మందిరంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. చిమిర్యాల గ్రామ సర్పంచ్ కొత్త గురవయ్య, దొరకుంట గ్రామ సర్పంచ్ పాలకి సురేష్, నల్లబండగూడెం గ్రామ సర్పంచ్ అల్సగాని భవాని శరబయ్య, రెడ్లకుంట గ్రామ సర్పంచ్ పోలంపల్లి కుటుంబరావు, ఉప సర్పంచ్ మల్లెల ప్రసాద్, మంగళ్ తండా గ్రామ సర్పంచ్ ధరావత్ బాబ్జీ నాయక్‌లతో పాటు రిటైర్డ్ డీపీఓ వెంకటేశ్వర్లు ను దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులతో శాలువాలతో సత్కరించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరం సందర్భంగా సాయి మందిరానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదం అందించడం ద్వారా సేవా కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం కల్పించారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు మాట్లాడుతూ, సాయి మందిరంలో ప్రతి గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలు, గ్రామస్తులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగవరపు లక్ష్మణరావు, రవి, ధరావత్ నాగేశ్వరరావు, శేషు, ఆలయ అర్చకులు సాయి శర్మతో పాటు దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరుపయంగా ఉన్న అంబులెన్స్

## ఎన్ని వార్తలు రాసిన మారని తీరు



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బిబి పాటిల్ ఎంపిగా ఉన్నప్పుడు మద్నూర్ ప్రభుత్వాస్పత్రికి భారీ అంబులెన్స్ ను తెచ్చి పెట్టారు. అలాంటి అంబులెన్స్ ద్వారా అత్యవసర రోగులకు ఉపయోగపడుతుందని విషయాన్ని దృష్టిలో పెట్టుకొని బీబీ పాటిల్ మద్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి దాదాపు రూ.22 లక్షల నిధులతో సౌకర్యాలు కలిగిన అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు. అలాంటి వాహనం మద్నూర్ ప్రభుత్వాస్పత్రిలో నిరుపయోగంగానే ఉండిపోయింది. నిలబెట్టిన చోటే తుప్పుపట్టే విధంగా మారింది. ఈ వాహనం నిరుపయోగంగా ఉండడానికి ముఖ్య కారణం దానికి డ్రైవర్ లేకపోవడమే. ఉన్న డ్రైవర్ను జిల్లా కేంద్రానికి తరలించడం, ఈ వాహనానికి ప్రత్యామ్నాయ డ్రైవర్ ను నియమించకపోవడమే నని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు దీనిపైన కఠినంగా నిర్ణయించి అంబులెన్స్ ను ప్రజాసేవలోకి తీసుకురావాలని మద్నూర్ మండల ప్రజలు కోరుతున్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# శబరిమలైలో అన్నదానం కోసం 124 సంచులు బియ్యం వితరణ




వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని బుధవారం రోజున జనవరిలో శబరిమలై ఆలయం వద్ద నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి మద్నూర్ మండల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో 124 బస్తాలు బియ్యం పలువురు ముందుకు వచ్చి వితరణ చేశారు ఈ బియ్యాన్ని లారీలో శబరిమలైకి తరలించే ఏర్పాట్లు చేశారు గురు స్వాములు రాజ్ మోహన్ స్వామి, లక్ష్మణ్ సాయిలు సంతోష్ , సందీప్, రాజు, నాగేష్, అయ్యప్ప స్వాములు బియ్యం శబరిమలైకి తరలించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎలక్షన్ ఓటర్ లిస్టు విడుదల



వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పురపాలక సంఘానికి సంబంధించినటువంటి డ్రాఫ్ట్ ఓటర్ లిస్టును రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ రాష్ట్ర మున్సిపల్ శాఖ ఆదేశాల మేరకు గురువారం వార్డుల వారీగా కమిషనర్ తాటి మల్లికార్జున్ గౌడ్ మున్సిపల్ ఆఫీసు నోటీస్ బోర్డు యందు పబ్లికేషన్ చేశారు. అదేవిధంగా ఈ ఓటర్ లిస్టులో ఎవరైనా పేరు తప్పుగా ఉన్న అడ్రస్ తప్పుగా ఉన్న ఒక వార్డుకు సంబంధించిన ఓటరు మరొక వార్డులోకి వచ్చిన ఈ అభ్యంతరాలను మున్సిపల్ ఆఫీస్ కు వచ్చి సంబంధిత ఓటరు లిఖితపూర్వకంగా తేదీ 01.01.2026 నుండి తేదీ 09.01.2026 లోపు ఇవ్వవలసిందిగా కమిషనర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు ఆఫీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామికి ఘనంగా పడిపూజ



వాస్తవం: హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలో గురువారం ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి వారికి పడి పూజ, పంచ అమృత అభిషేకం, పాలాభిషేకం పదునెట్టంబడి అభిషేకాలు నిర్వహించి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి ఆకుల రజిత వెంకన్న మాజీ చైర్పర్సన్, అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ ఆకుల వెంకన్న స్వామి, అధ్యక్షులు సుద్దాల చంద్రయ్య, నిర్వాహకులు సురేందర్ రెడ్డి, శివరాం, శ్రీకాంత్, శివ, సంపత్,ప్రవీణ్,కొంకటి రవి,మాటూరి గోపి, నర్సింగ్, వంగ రాజిరెడ్డి, సదానందం, ఎగ్గోజు వెంకన్న, ఆలయ అర్చకులు భానుమూర్తి, హనుమాన్ చాలీసా మహిళా పారాయణ బృందం, అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రాధమిక ఓటరు జాబితా సిద్ధం



వాస్తవం : తిరుమలగిరి

మున్సిపాలిటీ కార్యాలయంలో తేదీ 01-01-2026 గురువారం రోజు న మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులకు ప్రాధమిక ఓటర్ జాబితాని రూపొందించిన ట్లు మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ ఓ ప్రకటన లో తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం15,455 ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని ఇందులో 7638 పురు ష ఓటర్లు, 7817 స్త్రీ ఓటర్లు ఉన్నట్లుగా తెలిపారు.

## బాప్టిస్ట్ చర్చ్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



వాస్తవం : కోదాడ

స్థానిక నయానగర్‌లోని బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గత సంవత్స రం అంతా దేవాది దేవుడు తన చల్లని రెక్కల కింద కాపాడి ఆయేషారోగ్యాలతో నూతన సంవత్సరంలోకి ప్రవేశింప చేసినందుకు కృతజ్ఞతగా క్రైస్తవులు ప్రత్యే క ప్రార్థనలు జరిగించారు. దేశము తెలంగాణ రా ష్ట్రం నాయకులు అధికారులు వైద్యులు కార్మికులు సు ఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ప్రజల వర్ధిల్లాల ని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మా జీ మున్సిపల్ క్రిస్టియన్ సభ్యులు వంటిపాక జానకి యేసయ్య బొల్లికొండ కోటయ్య బానోతు జగ్గు నాయ క్ హెడ్ కానిస్టేబుల్ జాను రాంబాబు కోటేశ్వరమ్మ ప్రవళిక, స్రవంతి, శార కవిత కోటేశ్వరి, సుధా తది తరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



వాస్తవం : రాజేంద్రనగర్

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాజేంద్రనగ ర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు. గురువారం కేటీఆర్,మా జీమంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డిని కలిసి నూతన సంవత్స ర శుభాకాంక్షలు తెలియజేసిన రాజేంద్రనగర్ సర్కిల్ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎద్లకాడి సూర్యం, సర్కిల్ నాయకులు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువా రం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే జిల్లా ప్రజలకు,పో లీస్ అధికారులకు,సిబ్బందికి,మీడియా మిత్రులకు పోలీ స్ శాఖ తరుపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలి యజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మా ట్లాడుతూ…2026 నూతన సంవత్సరంలో సరికొత్త ఆ లోచనలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రజలకు మరింత మెరుగైన పోలీస్ సేవలు అందించే దుకు కృషి చేస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిర క్షణలో ప్రజలకు మరింత చేరువగా ఉండి, ప్రజలతో సమన్వయంతో పని చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా నేరాల నియంత్రణ, రోడ్డు భద్రత, మహిళలు మరియు పిల్లల రక్షణ, సైబర్ నేరాల నివారణ వంటి కీలక అం శాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, జిల్లాను శాంతియుతం గా నిలబెట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజ లందరు సుఖశాంతులతో, ఆనందంగా ఉండాలని కోరు కుంటూ, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల సేవలో ఉం టుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికా రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సెలెస్టియల్ హై స్కూల్లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్



వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సెలెస్టియల్ హై స్కూల్‌లో గురువారం కరస్పాండెంట్ బుర్ర రాధ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2026 వేడుక ల్లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. సు మారు 200 మంది విద్యార్థినివిద్యార్థులు భారత దేశం లోని 28 రాష్ట్రాల ప్రజల యొక్క వేషధారణలు వేసి 28 రాష్ట్రాల ప్రజలు తినే సుమారు 150 రకాల ఆహార పదార్థాలను తయారు చేసి 28 ఫుడ్ స్టాల్‌లో ప్రదర్శిం చారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు, పుర ప్రముఖులు వచ్చి వీక్షించి, విద్యార్థులను ప్రశంసలతో ముంచెత్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా వివిధ పాటలపై విద్యార్థులు నృత్యాలు చేశా రు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ… భారతదేశ ఉపఖం డం విభిన్న మతాలు, విభిన్న భాషలు, సంస్కృతులతో, వే షాధారణలతో కూడిన దేశమని కావున భారతదే శంలో ఉన్న వివిధ రాష్ట్రాలలో వివిధ ఆహార అలవాట్లు కలిగి ఉన్నారని తెలియజేస్తూ, వివిధ రాష్ట్రాల వేషధా రణ పట్ల, వారి ఆహార అలవాట్ల పట్ల విద్యార్థులలో అ వగాహన కల్పించడానికి ఈ ఫుడ్ ఫెస్టివల్ చాలా ఉపయోగపడుతుందన్నారు. భారతీయులందరము సమై క్యంగా ఉండడానికి ఇటువంటి ఉత్సవాలు, కార్యక్ర మాలు చాలా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ మచ్చ ఇందిర, ఉపాధ్యా యునిఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, పాల్గొన్నారు.

# నూతన సంవత్సరపు క్యాలెండర్ ఆవిష్కరణ




వాస్తవం : చందుర్తి

పిఆర్ టి యు టి ఎస్ చందుర్తి మండల శాఖ ఆధ్వ ర్యంలో గురువారం మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ , చందుర్తి మండల కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయులు తక్కల్ల లచ్చిరెడ్డి ల చేతుల మీదుగా 2 026 నూతన క్యాలెండర్ చందుర్తి ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందరరేగా పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ మాట్లాడుతూ… ఉ ద్యోగ ఉపాధ్యాయులందరికి నూతన శుభాకాంక్షలు తె లియజేస్తూ….ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న 6 డిఎ లను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని, జులై 2023 నుంచి అమలు కావలసిన పిఆర్ సి ని 45 శాతం ఫిట్ మెంట్ లో ప్రభుత్వం వచ్చే మార్చి లోపు అమలు చేయాలని, ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వా న్ని కోరారు. త్వరలో ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ వచ్చే విధంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు కృషి చేస్తున్నాయని కోరారు. ఈ కార్యక్రమంలో చందుర్తి పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ చారి, అసోసియేట్ అధ్యక్షులు కైరి లింగయ్య, జువ్వాడి అనిల్ కుమార్, కాపుల నరేష్, పల్లెవేణి రమే ష్, ఏరువ రమేష్, రాష్ట్ర మహిళా కార్యదర్శి రామగిరి స్వరాజ్య లక్ష్మీ, నాయిని రజిత, అన్నాడి రజిత, పిట్టల భాగ్యలక్ష్మి, సంయుక్తరాణి, భార్గవి, తదితర ఉపాధ్యాయు లు పాల్గొన్నారు.

# జగదేవపూర్‌లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వాస్తవం : జగదేవపూర్



నూతన సంవత్సరం సందర్భంగా జగదేవపూర్ మండలం అన్ని గ్రామాల్లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మహిళలు తమ ఇళ్ళ ముందు 2026 ఆకారంలో రకరకాల ముగ్గులు వేశారు. అలాగే దేవాలయాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిగుల నర్సాపూర్ గ్రామంలో గల శ్రీ కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి జన్మదినం సందరరేగా కొండపోచమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు కొండపోచమ్మకు తరలివచ్చారు. కొండపోచమ్మ మీదుగా కొండపోచమ్మ ఆలయం నుండి వట్టిపల్లి మునిగడప మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు.ఊరురా కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డికి స్వాగతం పలుకుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, సర్పంచులు సంధ్య శ్రీనివాస్, మహేష్ యాదవ్, విద్యాధర్, ముచ్చపతి బాలయ్య, స్వప్న, ప్రకాష్, మాజీ కొండపోచమ్మ చైర్మన్ హనుమంత రెడ్డి,మల్లేశం, రజిత రమేష్, ఉప సర్పంచ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

వాస్తవం : సిరిసిల్ల

శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (జనవరి 1వ తేది నుండి 31 వరకు) రాజన్న సిరిసిల్లజిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు ,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని,నిబంధనలకు విరుద్దిదంగా డి జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.జిల్లా ప్రజలు పోలీసు వారికి సహకరించాలని,శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

# మల్యాల గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి సన్మానం

వాస్తవం : చందుర్తి



చందుర్తి మండలం మల్యాల గ్రామ పంచాయతీ నూతనంగా పాలన వర్గానికి గ్రామ శ్రీ వెంకటేశ్వర మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం సన్మానించారు.గ్రామపంచాయతీ ఎన్నికలో సర్పంచ్ గా గెలుపొందిన మాందాల శారద- అబ్రహం, ఉప సర్పంచ్ గా అనపర్తి నరేష్ కుమార్, 6 వ వార్డు సభ్యులుగా పాటి సుధాకర్ లను శ్రీ వెంకటేశ్వర మున్నూరు కాపు సంఘ సభ్యులు సన్మానించారు.ఈ సందరరేగా సంఘ సభ్యులు మాట్లాడుతూ..... గ్రామపంచాయతీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుపొందిన గ్రామ పాలక వర్గ సభ్యులను మా సంఘం తరపున సన్మాన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన బోరు ఏర్పాటు చేసిన గ్రామ సర్పంచ్



వాస్తవం : కోదాడ

అనంతగిరి మండలం ఖానాపురం గ్రామంలో బీసీ కాలనీలో ప్రజలకు నీటి సమస్య తీరింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామ సర్పంచ్ కంటూ లాజరు, ఉపసర్పంచ్ గింజుపల్లి జగ్గయ్య మూడో వార్డులో నూతన బోరు ఏర్పాటుచేసి గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకొని ప్రారంభించారు. దీంతో గ్రామంలో 2,34,5 వార్డుల లో నీటి సమస్య తీరుతుందని వేసవిలో సైతం నీటికి ఎటువంటి ఇబ్బంది ఉండదని వారు తెలిపారు. ప్రణాళిక ప్రకారం గ్రామంలో ఒకొక అభివృద్ధి కార్యక్రమం పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలలో గ్రామస్తులు సహకరించాలని ఈ సందరరేగా వారు ఇరువురు కోరారు.ఇచ్చిన హామీ నెరవేర్చిన ఖానాపురం పాలకవర్గానికి బీసీ కాలనీ ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ గింజుపల్లి రఘు, కాంగ్రెస్ నాయకులు ఉయ్యాల వీరయ్య గౌడ్, వార్డు మెంబర్ లు శీలం శ్రావణి నాగేంద్రబాబు, మాధవి గోపి, గ్రామస్తులు కొలిచలం వెంకటేశ్వర్లు, సిద్దేపల్లి లక్ష్మయ్య, ఆలూరి రమేష్, మహిళలు పాల్గొన్నారు.

# వాగ్దేవిలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వాస్తవం : చందుర్తి




చందుర్తి మండలంలోని జోగాపూర్ గ్రామంలోని వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థిని విద్యార్థులు కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.నూతన సంవత్సరం సందరరేగా పిల్లలు ఆనందోత్సాహాల మధ్య సంతోషంగా ఆటపాటలతో గడిపారు.పిల్లలు నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందరరేగా వాగ్దేవి పాఠశాల కరస్పాండెంట్ రాజూరి సద్గుణాచారి మాట్లాడుతూ... పిల్లలు మంచిగా చదివి పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాటారం మార్కెట్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

వాస్తవం : కాటారం



కాటారం మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా రైతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజాపాలన ప్రభుత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలని మార్కెట్ కమిటీ ఆకాంక్షించింది.మార్కెట్ చైర్‌పర్సన్ పంతకాని తిర్మల మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, ఎల్లవేళలా ప్రజల పక్షాన నిలబడతామని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలోమార్కెట్ వైస్ చైర్మన్ చినాల బ్రహ్మారెడ్డి,డైరెక్టర్లు మహేష్, తిరుపతి రావు, పిలమారి రమేష్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఎం.డి. ఇర్షాద్, తోట రామకృష?, సదవాలి,నాయకులు ఆత్మకూరి కుమార్ యాదవ్, మహేష్, కొండగొర్ల రాంనారాయణ, దేవదాస్,మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం లేక అభివృద్ధికి నోచుకోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం

## బి.ఆర్.యస్.పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంనకు గత రెండు సంవత్సర కాలం నుండి నూతన పాలక వర్గం లేకపోవడంతో దేవాలయం సరి అయినా అభివృద్ధి కీ నోచుకోవడం లేదని బి. ఆర్.ఎస్. పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డి గురువారం పార్టీ నాయకులతో కలిసి దేవాలయం ఈవో అందుబాటులో లేనందున జూనియర్ అసిస్టెంట్ నీలి కుమారస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయిలేని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో కొంత అభివృద్ధి జరిగిన కూడ దేవాలయంనకు వచ్చే వేలాది భక్తులకు దర్శన ఏర్పాట్లు చేయడంలో అధికారులు పట్టించుకోనట్లుగా వ్యవరిస్తున్నారని





దేవాలయం చుట్టు ప్రక్క పరిధిలో సరి అయినా పరి శుభ్రత లేదని స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ పదివి చేపట్టిన నుండి నెలకు ఒక్క సారి వచ్చి దేవాలయంను దర్శించుకుంటున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంనకు నూతన పాలక వర్గం ఏర్పాటు చేయడంలో చోరువ చూపడం లేదని దీనిలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నకు పాలక వర్గం ఏర్పాటు కోసం మంత్రిపై ఒత్తిడి పెంచాలని కోరారు. కనీసం ఇప్పటికైన దేవాలయం ను మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకొని వెంటనే నూతన పాలక వర్గం ఏర్పాటు చేయాలని బి. ఆర్.యస్.పార్టీ పక్షాన కోరారు. పాలక వర్గం ఏర్పాటులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే బి.ఆర్. యస్.పార్టీ పోరాడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్. యస్.పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ పార్టీ సీనియర్ నాయకులు మల్కి రెడ్డి మోహన్ రెడ్డి, యాస శ్రీనివాస్, భూక్యా రాజు నాయక్, దొంతరబోయిన శ్రీనివాస్, మఒద జానకి రాం రెడ్డి, తదితరులు పాలుగోన్నారు.

# అరైవ్-అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ

## రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

వాస్తవం : గోదావరిఖని

రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ పేర్కొన్నారు. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా, రోడ్డు భద్రతపై రూపొందించిన 'అరైవ్-అలైవ్' పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్ ,సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమా



దాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, అతివేగం, సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం, మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం, రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు, ఎదురుగా వచ్చే వాహనాలు, పాదచారులు, జంతువులు, ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని తెలిపారు. ఈ పరిస్థితుల్లో అతివేగం, ఓవర్‌టేకింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని, తప్పనిసరిగా లో-బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. వాహనాల మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని, అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని, లేన్ మార్చడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నిర్దిష్ట వేగంతో వాహనాలు నడపడం ద్వారా స్కిడింగ్‌ను నివారించవచ్చని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి, తమ ప్రయాణాన్ని సురక్షితంగా మరియు విజయవంతంగా ముగించాలని సీపీ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుల - వర్గ జమిలి పోరాట సిద్ధాంత కర్త మారోజు వీరన్న ఆశయాలు నేటితరానికి ఆదర్శం

## సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని పూలే - అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రోజు సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లన్న ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార స్ఫూర్తి ప్రదాత మారోజు వీరన్న 64 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహనీయులు మహాత్మా జ్యోతి రావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి కేక్ కట్ చేసి మాట్లాడుతూ కులం , వర్గం ఏకం చేసి ఎర్ర జెండాతో పూలే- అంబేద్కర్ ఆలోచనలను జత చేసి నూతన ఎజెండాతో భారత దేశంలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి బహు



జన రాజ్యాధికారం కోసం కృషి చేసిన మహనీయుడు మారోజు వీరన్న అని అన్నారు. బహుజన కులాలందరు ఎవరికి వారే వారి అస్తిత్వం కోసం సంఘాలు ఏర్పాటు చేసుకొని తిరిగి బహుజన రాజ్యాధికారం, ఆత్మగౌరవం కోసం ఏకం కావాలని పిలుపునిచ్చారని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారులు కందుకూరి ప్రవీణ్, రజక సంఘం మండల అధ్యక్షులు పులిమామిడి సోమన్న, మైనారిటీ నాయకులు ఎండీ ఖాసిం, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగన్న, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి బ్రహ్మం, ఎంసీపీ ఐ యూ నియోజకవర్గం నాయకులు నల్గూరి రమేష్, సామాజిక ఉద్యమ నాయకులు పత్తెపురం యాదగిరి, బుషిపాక ఉదయ్, జై భారత్ బీసీ సంఘం అధ్యక్షులు రాంమూర్తి, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష?, మండల నాయకులు ముద్దంగుల యాదగిరి, సామాజిక నాయకులు పల్లేల్ రంజిత్, పానుగంటి శ్రీనివాస్, కందుకూరి రవి, చింత శంకర్, కన్నెబోయిన సోమన్న, అనంతుల నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచి పాత్ర కీలకం

సర్పంచి శ్రీనివాస్ గౌడ్‌ను సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం

వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

పెద్దపల్లి మండలం హనుమంతుని పేట గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మేడగోని శ్రీనివాస్ గౌడ్‌ను నూతన సంవత్సరం సందర్భంగా గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణతో పాటు జాతీయ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కురుమ మధుకర్ లు సర్పంచ్ని సన్మానించి గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొని పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలో అనేక సమస్య లకు సర్పంచి పరిష్కార కర్త కాబట్టి



ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని బాధ్యతతో నిర్వర్తించాలని అభిప్రాయపడ్డారు.బహుజన ఉద్యమాల పట్ల అభిమానంతో ఉండే సర్పంచి శ్రీనివాస్ గౌడ్ సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో బీసీల ఐక్యతకు తీవ్రంగా ప్రయత్నిస్తామని తాడూరు శ్రీమన్నారాయణ పేర్కొన్నారు.

# కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే

### కేసీఆర్ హయాంలో తెలంగాణకు తీరని అన్యాయం సీఎం రేవంత్‌రెడ్డి ఫైర్

**హైదరాబాద్, జనవరి1 :** సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ అండ్ కో తమ ప్రభుత్వంపై కావాలనే విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమానికి నీళ్లే ప్రధాన కారణమని తెలిపారు. బీఆర్ఎస్ నేతల ది సంకుచిత స్వభావమని విమర్శించారు. కేసీఆర్ నోరు తెరిస్తే అబద్ధాలే మాట్లాడుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ హయాంలోని పదేళ్లలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం నదీ జలాల అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ఈ ప్రజంటేషన్‌కు హాజరై ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణకు రావాల్సిన నీటి వాటాపై ఏపీ ప్రభుత్వంపై తీవ్ర వత్తిడి తెస్తున్నామని చెప్పుకొచ్చారు. గతంలో కేసీఆర్, హరీశ్‌రావు చేసిన సంతకాలే తెలంగాణకు మరణశాసనంగా మారాయని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ నీటి చౌర్యం చేస్తున్న.. తెలంగాణ వాటాను మనం వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కమీషన్ల కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ఆ ప్రాజెక్టును మార్చారని మండిపడ్డారు. తలా వదిలేసి తోక దగ్గర నీళ్లు తెచ్చేలా ప్రాజెక్టు డిజైన్



చేశారని విమర్శించారు. ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీల ఒప్పందాన్ని కేసీఆర్ చేశారని ఆరోపణలు చేశారు. ఏపీకి 66శాతం నీళ్ల శాశ్వత హక్కు వచ్చేలా కేసీఆర్ సంతకం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ నీటి లెక్కలు చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోం దని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

# అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అనుముల

### కేసీఆర్‌పై గోబెల్స్ ప్రచారం.. రేవంత్‌పై హరీశ్‌రావు ఫైర్

**హైదరాబాద్, జనవరి1 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు రేవంత్‌రెడ్డి తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని పారించారని విమర్శలు చేశారు. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ అనుముల రేవంత్‌రెడ్డినేనని ఎద్దేవా చేశారు హరీశ్‌రావు. నటనకు ఇచ్చినట్లు అబద్ధాలకు కూడా ఆస్కార్ గనుక ఇస్తే అంతర్జాతీయంగా అందరూ ముక్తకంఠంతో రేవంత్‌రెడ్డినే ఎంపిక చేస్తారని సెటైర్లు గుప్పించారు. ఈ మేరకు గురువారం హరీశ్‌రావు ఓ ప్రకటన విడుదల చేశారు. బేసిన్లపై రేవంత్‌రెడ్డికి బేసిక్ నాలెడ్జ్ లేదన్నది బహిరంగ సత్యమని ఆరోపించారు. ఇవాళ కొత్తగా తెలిసింది, ముఖ్యమంత్రికి బచావత్ ట్రిబ్యునల్‌కు, బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు కూడా తేడా తెలియదన విషయం వెల్లడైందని ఎద్దేవా చేశారు హరీశ్‌రావు.'పాపం కీర్తిశేషులైన బచావత్ ఏ లోకంలో ఉన్నారో కానీ, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రదర్శిస్తున్న అజ్ఞానాన్ని చూసి ఎంత మదన పడేవారోనని విమర్శించారు. నోటితో మాట్లాడుతూ నొసటితో వెక్కిరించడం రేవంత్‌రెడ్డి నైజం. అసెంబ్లీకి వస్తే కేసీఆర్‌ను అవమానించమని ఒకవైపు చెబుతూనే అదే ప్రెస్‌మీట్‌లో అర్థం లేకుండా మాట్లాడుతావా. తెలంగాణ పోరాటాన్ని ఉరకలెత్తించి, నాలుగు కోట్ల ప్రజలను ఒక్కటి చేసి ప్రాణాలకు తెగించి నిరాహారదీక్ష చేసి.. కాంగ్రెస్ మెడలు వంచి కేసీఆర్ తెలంగాణను సాధించారు. నీకు సంస్కారం, మర్యాద అనే పదాలకు అర్థం కూడా తెలియదు. నీకు తెలిసిందంతా అనాగరికమైన భాష, అభ్యంతరకరమైన పదజాలమే. కేసీఆర్‌ని, నన్ను ఉరి తీయాలని, రాళ్లతో కొట్టాలని అంటూ అనాగరిక వ్యాఖ్యానాలు చేస్తూ.. మరోవైపు మర్యాద పాటిస్తానని సుద్ద పూసలా నటిస్తావా?. డొంక తిరుగుడు మాటలు తప్ప, పోలవరం నల్లమలసాగర్ విషయంలో నేను వేసిన ప్రశ్నకు ఎందుకు సూటిగా సమాధానం చెప్పలేదు' అని హరీశ్‌రావు ప్రశ్నించారు.'నువ్వు గోదావరి బనకచర్ల మీద సుప్రీంకోర్టులో పోరాడేదే నిజమైతే, ఢిల్లీ మీటింగ్‌కి ఎందుకు పోయావు... కమిటీ ఎందుకు వేశావు, ఆ కమిటీ వేసిన సంగతి ప్రజలకు వెల్లడించకుండా ఎందుకు రహస్యంగా దాచిపెట్టావ్?. కమిటీ వేయడం



అంటేనే ఏపీ జలదోపిడికి తలుపులు తెరవడమే. కృష్ణాలో 763 టీఎంసీలు నువ్వు అడుగుతుంటే కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారని అసత్యాలు చెబుతున్నావ్. కేసీఆర్ 299కి ఒప్పుకున్నది నిజమైతే, మొత్తం 811 టీఎంసీలు పునఃపంపిణీ చేయాలని రాష్ట్రానికి వచ్చిన 42 రోజుల్లోనే ఎందుకు లేఖ రాశారు? ఈరోజు నువ్వు కొత్తగా 71శాతం వాటా తెలంగాణకు రావాలని మాట్లాడావు. ఆనాడే కేసీఆర్ 811 టీఎంసీల్లో 69శాతం తెలంగాణకు దక్కాలని డిమాండ్ చేసిన విషయం నీకు తెలియదా? ఎందుకు ఈ నిజాన్ని దాచిపెట్టి గోబెల్స్ ప్రచారానికి ఒడిగడుతున్నావు. కేంద్ర ప్రభుత్వం స్పందించకపోతే సుప్రీంకోర్టుకు ఎందుకు వెళ్తారు' అని హరీశ్‌రావు నిలదీశారు.

## శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామిని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అడ్లూరి లక్ష్మణ్‌కు ఘన స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలు 2026 సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ భీమేశ్వర స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ వెంట ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఉన్నారు. ఆలయ అధికారులు, అర్చకులు వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## సబితా ఇంద్రారెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు



వాస్తవం : రాజేంద్రనగర్

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జి పి. కార్తీక్ రెడ్డి లను మణికొండ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విచ్చేసిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులందరికీ సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మణికొండ యువ నాయకుడు ఉసేన్ జన్మదిన సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లు శుభాశీస్సులు తెలిపారు.

## అనాధ బాలికల, బాలుర మధ్య కేక్ కట్ చేసిన సిఐ ప్రభాకర్



వాస్తవం : జూబ్లీహిల్స్

నూతన సంవత్సరం పండుగని అందరు కుటుంబ సభ్యుల మధ్య స్నేహితుల మధ్య శ్రేయోభిలాషుల మధ్య ఘనంగా చేసుకుంటారు. కానీ ఈ సాంప్రదాయానికి విభిన్నంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం మధురానగర్ సిఐ ప్రభాకర్ (స్టేషన్ హౌస్ ఆఫీసర్ ) స్టేట్ హోమ్ లోని బాలికల, బాలుర మధ్య గురువారం నూతన సంవత్సర కేకును కట్ చేసి వాళ్లకి తినిపించి, పిల్లలందరికీ నూతన సంవత్సరం(2026) శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హోమ్ కి సంబంధించిన అధికారిణిలు, కిందిస్థాయి సిబ్బంది పాల్గొన్నారు వివిధ ఆకారాలతో ఉన్న కేకులను తీసుకువచ్చి విద్యార్థిని విద్యార్థుల మధ్యపెట్టి కేక్ కట్ చేసి వారిని సంతోషపరిచారు సిఐ ప్రభాకర్..తన హోదాను మరిచి పిల్లలతో మమేకమై నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరిపారు సీఐ ప్రభాకర్.